కోడింగ్ అండ్ డీకోడింగ్-7

ఉదా: ఒక కోడ్ భాషలో CAT కోడ్ 24. DOG కోడ్ 26 అయితే COW కోడ్?

సమాధానం: 'CAT' పదంలోని అక్షరాల క్రమ సంఖ్యలు = 3, 1, 20

వీటి మొత్తం = 3 + 1 + 20 = 24

'DOG' పదంలోని అక్షరాల క్రమ సంఖ్యల మొత్తం = 4 + 15 + 7 = 26

ఇదే విధంగా 'COW' పదంలోని అక్షరాల క్రమ సంఖ్యల మొత్తం = 3 + 15 + 23 = 41

∴ సమాధానం : 41

ఉదా: 'CAT' కోడ్ 60, 'DOG' కోడ్ 420, అయితే COW కోడ్ ?

సమాధానం: 'CAT' లోని అక్షరాల క్రమ సంఖ్యల లబ్ధం = $3 \times 1 \times 20 = 60$

'DOG'లోని అక్షరాల క్రమ సంఖ్యల లబ్ధం = $4 \times 15 \times 7 = 420$

ఇదే విధంగా 'COW' పదంలో = $3 \times 15 \times 23 = 1035$

∴ సమాధానం: 1035

ఉదా: 'ACE' కోడ్ 81, BAD కోడ్ 49 అయితే ADD కోడ్ ?

సమాధానం: 'ACE'లోని అక్షరాల క్రమసంఖ్యలు = 1, 3, 5

వీటి మొత్తం వర్గం = $(1 + 3 + 5)^2 = 9^2 = 81$

'BAD'లోని అక్షరాల క్రమ సంఖ్యల మొత్తం వర్గం = $(2 + 1 + 4)^2 = 7^2 = 49$

ఇదే కోడింగ్ విధానం ప్రకారం ADD కోడ్ = $(1 + 4 + 4)^2 = 9^2 = 81$

∴ సమాధానం: 81

ఉదా: 'ACE' కోడ్ 35, BAD కోడ్ 21 అయితే ADD కోడ్ ?

సమాధానం: 'ACE'లోని అక్షరాల క్రమ సంఖ్యల వర్గాల మొత్తం

$= 1^2 + 3^2 + 5^2 = 1 + 9 + 25 = 35$

'BAD'లోని అక్షరాల క్రమసంఖ్యల వర్గాల మొత్తం

$= 2^2 + 1^2 + 4^2 = 4 + 1 + 16 = 21$

ఇదే విధానం ప్రకారం 'ADD' కోడ్ =

$1^2 + 4^2 + 4^2 = 1 + 16 + 16 = 33$

∴ సమాధానం: 33

ఉదా: 'ACE' కోడ్ 72, 'BAD' కోడ్ 74 అయితే CAT కోడ్ ?

సమాధానం: 'ACE'లోని అక్షరాల క్రమసంఖ్యలు వ్యతిరేక దిశలో

$= 27 - 1, 27 - 3, 27 - 5$

$= 26, 24, 22$

వీటి మొత్తం = 26 + 24 + 22 = 72

'BAD'లో $= 27 - 2, 27 - 1, 27 - 4$

$= 25, 26, 23$

వీటి మొత్తం = 25 + 26 + 23 = 74

ఇదే విధంగా 'CAT' కోడ్

$= (27 - 3) + (27 - 1) + (27 - 20)$

$= 24 + 26 + 7 = 57$

∴ సమాధానం: 57

ఉదా: 'CRICKET' కోడ్ 3993252, 'ROCKET' కోడ్ 963252 అయితే 'PACKET' కోడ్ ?

సమాధానం: 'CRICKET'లోని అక్షరాల క్రమసంఖ్యలు = 3, 18, 9, 3, 11, 5, 20

క్రమసంఖ్యలో రెండంకెలు ఉంటే వాటి మొత్తాన్ని లెక్కించగా... 1+8 = 9, 1+1 = 2, 2+0 = 2

ఇప్పుడు వీటన్నింటినీ వరుసగా రాస్తే 3993252 అనే కోడ్ ఏర్పడింది.

'ROCKET'లోని అక్షరాల క్రమసంఖ్యలు =

18, 15, 3, 11, 5, 20 దీని కోడ్ = 963252

ఇదే విధానం ప్రకారం... PACKETలోని అక్షరాల క్రమసంఖ్యలు = 16, 1, 3, 11, 5, 20

∴ దీని కోడ్ = 713252

ఉదా: 'KNOWLEDGE' కోడ్ 81. 'INNOVATION' కోడ్ 100 అయితే 'INTERNATIONAL' కోడ్ ?

సమాధానం: 'KNOWLEDGE'లోని అక్షరాల సంఖ్య = 9 దీని వర్గం = $9^2 = 81$

'INNOVATION'లోని అక్షరాల సంఖ్య వర్గం = $10^2 = 100$

అలాగే 'INTERNATIONAL'లోని అక్షరాల సంఖ్య = 13 కాబట్టి దీని కోడ్ = $13^2 = 169$

∴ సమాధానం: 169

ఉదా: TALL – ALL = 20 అయితే RATE – ATE = ?

సమాధానం: 'TALL'లో అక్షరాల క్రమసంఖ్యల మొత్తం నుంచి ALL పదంలోని అక్షరాల క్రమసంఖ్యల మొత్తాన్ని తీసివేస్తే =

(20 + 1 + 12 + 12) – (1 + 12 + 12) = 20

ఇదే విధానం ప్రకారం RATE – ATE

= (18 + 1 + 20 + 5) – (1 + 20 + 5) = 18

ఉదా: 'BUS' కోడ్ 126, 'LORRY' కోడ్ 440 అయితే 'TRAINS' కోడ్ ?

సమాధానం: 'BUS'లో అక్షరాల క్రమసంఖ్యల మొత్తం = 2 + 21 + 19 = 42

'BUS'లో అక్షరాల సంఖ్య = 3

∴ దీని కోడ్ = 42 × 3 = 126

'LORRY'లోని అక్షరాల క్రమసంఖ్యల మొత్తం =

12 + 15 + 18 + 18 + 25 = 88

'LORRY'లో అక్షరాల సంఖ్య = 5

∴ దీని కోడ్ = 88 × 5 = 440

అలాగే 'TRAINS' కోడ్

= (20 + 18 + 1 + 9 + 14 + 19)×6

= 81 × 6 = 486

∴ సమాధానం: 486

ఉదా: IS + WAS = 71 అయితే ARE + WERE = ?

సమాధానం: IS, WASల్లోని అక్షరాల క్రమ సంఖ్యల మొత్తం

= 9 + 19 + 23 + 1 + 19 = 71

ఇదే విధంగా ARE + WERE =

1 + 18 + 5 + 23 + 5 + 18 + 5 = 75

ఉదా: APPLE = 10, ORANGE = 12

అయితే PINEAPPLE = ?

సమాధానం: 'APPLE'లో అక్షరాల సంఖ్య = 5,

5 × 2 = 10

'ORANGE'లో అక్షరాల సంఖ్య = 6,

6 × 2 = 12

ఇదే విధంగా PINEAPPLE = 9 × 2 = 18

∴ సమాధానం: 18

ఉదా: CONTROL = 82, RUNNER = 58 అయితే HYDERABAD = ?

సమాధానం: 'CONTROL'లోని అక్షరాల క్రమసంఖ్యలు = 3, 15, 14, 20, 18, 15, 12 . రెండుసార్లు వచ్చిన 'O' అనే అక్షరం క్రమసంఖ్యను ఒకేసారి పరిగణించి అన్నింటినీ కూడితే...

3 + 15 + 14 + 20 + 18 + 12 = 82

'RUNNER'లోని అక్షరాల క్రమసంఖ్యలను కూడా పై విధంగా కూడితే... 18 + 21 + 14 + 5 = 58

ఇదే విధంగా HYDERABAD కోడ్ =

8 + 25 + 4 + 5 + 18 + 1 + 2 = 63

∴ సమాధానం = 63

ఉదా: ECONOMY = 30, HISTORY = 44 అయితే GEOGRAPHY = ?

సమాధానం: 'ECONOMY'లోని అక్షరాల క్రమసంఖ్యలు వరుసగా... 5, 3, 15, 14, 15, 13, 25. ఈ క్రమసంఖ్యల్లో ఒకట్ల (units place) స్థానంలో ఉన్న అంకెలను మాత్రమే కూడితే... 5 + 3 + 5 + 4 + 5 + 3 + 5 = 30

'HISTORY'లోని అక్షరాల క్రమసంఖ్యలు...

8, 9, 19, 20, 15, 18, 25

వీటిలో కూడా ఒకట్ల స్థానంలో ఉన్న అంకెలను మాత్రమే కూడితే... 8+9+9+0+5+8+5 = 44

'GEOGRAPHY'లోని అక్షరాల క్రమసంఖ్యలు వరుసగా... 7, 5, 15, 7, 18, 1, 16, 8, 25

పై కోడింగ్ విధానం ప్రకారం కోడ్ =

7 + 5 + 5 + 7 + 8 + 1 + 6 + 8 + 5 = 52

∴ సమాధానం: 52

ఉదా: MANGO = 20, PINEAPPLE = 44 అయితే ORANGE = ?

(గ్రూప్–1 మెయిన్స్, 2008)

సమాధానం: పై ప్రశ్నలోని కోడింగ్ విధానాన్నే ఈ ప్రశ్నకూ వర్తింపచేయొచ్చు. 'ORANGE' పదంలోని అక్షరాల క్రమసంఖ్యలు.. 15, 18, 1, 14, 7, 5. వీటిలో ఒకట్ల స్థానంలో ఉండే అంకెలను కూడితే... 5 + 8 + 1 + 4 + 7 + 5 = 30

∴ సమాధానం = 30

ఉదా: E=5, HOTEL=12 అయితే LAMB=?

సమాధానం: 'E' క్రమసంఖ్య = 5 = 5/1

'HOTEL'లోని అక్షరాల క్రమసంఖ్యల మొత్తం = 8 + 15 + 20 + 5 + 12 = 60

'HOTEL'లో అక్షరాల సంఖ్య = 5

∴ 60/5 = 12

ఇదే కోడింగ్ విధానం ప్రకారం 'LAMB'లోని అక్షరాలు క్రమసంఖ్యల మొత్తం = 12 + 1 + 13 + 2 = 28.


'LAMB'లోని అక్షరాల సంఖ్య = 4

∴ LAMB కోడ్ = 28/4 = 7


ఉదా: 'THURSDAY' కోడ్ VJWTUFCA అయితే 'JQPGUVA' దేనికి కోడ్ అవుతుంది?

(గ్రూప్–1 మెయిన్స్, 2008)

సమాధానం:



అంటే ఇచ్చిన పదంలోని ప్రతి అక్షరం నుంచి '2' స్థానాలు ముందుకు వెళ్తే కోడ్ పదం ఏర్పడింది. కాబట్టి కోడ్ పదాన్ని డీకోడ్ చేయాలంటే ప్రతి అక్షరం నుంచి 2 స్థానాలు వెనక్కి వెళ్లాలి.



∴ సమాధానం: HONESTY

ఉదా: REQUST = S2R52TU అయితే 'ACID'కి కోడ్ ?

∴ సమాధానం: 'REQUEST' కోడ్ పరిశీలిస్తే

$R \xrightarrow{+1} S,\ E \to 2,\ Q \xrightarrow{+1} R,\ U \to 5,$

$E \to 2,\ S \xrightarrow{+1} T,\ T \xrightarrow{+1} U$ గా కోడ్ చేశారు.

అంటే A, E, I, O, U అచ్చులు వరుసగా 1, 2, 3, 4, 5గా కోడ్ అయ్యాయి. హల్లులు వాటి తర్వాత అక్షరాలుగా కోడ్ చేశారు. కాబట్టి 'ACID' కోడ్...

$A \to 1,\ C \xrightarrow{+1} D,\ I \xrightarrow{+1} 3,\ D \xrightarrow{+1} E$

∴ సమాధానం: 1D3E

ఉదా: ఒక కోడ్ భాషలో 'LADY' కోడ్ B6A1B2A13 అయితే INDIA కోడ్?

(గ్రూప్–1 మెయిన్స్, 2008)

సమాధానం: 'LADY' కోడ్ పరిశీలిస్తే కింది కోడింగ్ విధానం అవగతమవుతుంది.

అక్షరం: A, B, C, D, E, F, G, H - - - W, X, Y, Z

కోడ్: A1, B1, A2, B2, A3, B3, A4, B4, --- A12, B12, A13, B13

('Z' కోడ్ : B13) * ఈ పట్టిక పూర్తిగా వేయండి.

కాబట్టి INDIA కోడ్ : A5B7B2A5A1.

ఉదా: RENT = 47, ROCKET = 32 అయితే CRICKET = ?

సమాధానం: 'RENT'లో హల్లుల క్రమసంఖ్యల మొత్తం నుంచి అచ్చుల క్రమసంఖ్యల మొత్తాన్ని తీసివేస్తే...

(18 + 14 + 20) – 5 = 52 – 5 = 47

ROCKETలో కూడా... (18 + 3 +11+ 20) – (15 + 5) = 52 – 20 = 32

కాబట్టి CRICKET కోడ్

= (3 + 18 + 3 + 11 + 20) – (9 + 5)

= 55 – 14 = 41

సమాధానం: 41

ఉదా: 'PARENT' కోడ్ BDFGJK, 'CHILDREN కోడ్ MOXQUFGJ అయితే 'REPRINT' కోడ్ ?

సమాధానం: ఇచ్చిన దత్తాంశాన్ని పరిశీలిస్తే ప్రత్యేకమైన కోడింగ్ విధానమంటూ ఏమీ లేదని స్పష్టమవుతోంది. ఇక్కడ ఒక అక్షరాన్ని ఇంకో అక్షరంగా కోడ్ చేశారు. ఈ రకమైన కోడింగ్‌ను "Direct Letter to Letter Coding" అంటారు. కాబట్టి REPRINT కోడ్ = FGBFXJK

సమాధానం: FGBFXJK

ఉదా: TWENTY = 863985, ELEVEN = 323039 అయితే TWELVE = ?

సమాధానం: ఇక్కడ కూడా Direct Letter to Letter Coding చేశారని అర్థం చేసుకోవచ్చు. అంటే

T →8, W → 6, E → 3, N → 9, Y → 5, L → 2, V → Oగా కోడ్ చేశారు.

కాబట్టి TWELVE = 863203

∴ సమాధానం : 863203

ఉదా: DICTIONARY = 1234256789 అయితే ORDINARY = ?

సమాధానం:

ఇక్కడ ఇచ్చిన పదంలోని ఆయా అక్ష రాలను దాని కోడ్ సంఖ్యలోని ఆయా అంకెలుగా వరుసగా కోడ్ చేశారని తెలుస్తోంది.

కాబట్టి 'ORDINARY' కోడ్ = 58126789

ఉదా: EARTH = QPMZS

అయితే HEART = ?

సమాధానం: SQPMZ